ప్రజాశక్తి

గురువారం 27 జూన్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఎమ్మెల్సీ పదవిపై గంపెడాశలు

టిడిపి, జనసేన నేతల ప్రయత్నాలు - నామినేటేడ్ పోస్టులపైనా దృష్టి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఇటీవల జరిగిన ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం దక్కని పలువురు టిడిపి, జనసేన నాయకులు ప్రత్యామ్నాయ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమంది నామినేటెడ్ పోస్టుల కోసం ప్రయత్నిస్తుండగా ఎక్కువమంది ఎమ్మెల్సీ స్థానం కోసం ప్రయత్నిస్తున్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలకు బుధవారం నోటిఫికేషన్ వెలువడటంతో పలువురు నేతలు ఈ దిశగా అడుగులు వేస్తున్నారు.

కొమ్మాలపాటి శ్రీధర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్, జంగా కృష్ణమూర్తి

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం దక్కని కొంత మంది నేతలకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నేరుగా ఎమ్మెల్సీలుగా అవకాశం ఇస్తామని భరోసా ఇచ్చారు. టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యేలు కొమ్మాలపాటి శ్రీధర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జంగా కృష్ణమూర్తి తదితరులు ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్నారు. పెదకూరపాడులో టిక్కెట్ దక్కని కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తానని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలోనే హామీ ఇచ్చారు. తెనాలి నుంచి జనసేన పొత్తు వల్ల టిక్కెట్ దక్కని ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు తగిన ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చారు. జంగా కృష్ణమూర్తి వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. గురజాల టిక్కెట్ ఆశించి ఆయన టిడిపిలో చేరినా అప్పటికే ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు అవకాశం ఇవ్వడం వల్ల జంగా కృష్ణమూర్తికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కలేదు. ఒక దశలో నర్సరావుపేట టిక్కెట్ అడిగినా అదీ దక్కలేదు. పార్టీ మారడం వల్ల పార్టీ ఫిరాయింపుల చట్టం కింద ఆయనపై మండలి చైర్మన్ అనర్హత వేటు వేశారు. దీంతో ఆయన ఏడాది ముందే ఎమ్మెల్సీ స్థానం కోల్పోయారు. తిరిగి తనకు ఎమ్మెల్సీ ఇవ్వాలన్న కోరికతో ఆయన టిడిపిలో చేరారు. అయితే ఆయనకు ఎక్కువ ఖాళీలు వచ్చినప్పుడు వచ్చే ఏడాది మార్చిలో ఎమ్మెల్సీగా ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.

గతేడాది ఎమ్మెల్సీ ఎన్నికలప్పుడు టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనూరాధా విజయానికి సహకరించిన తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి గత ఎన్నికల్లో బాపట్ల పార్లమెంటు స్థానం ఆశించినా అవకాశం దక్కలేదు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో టిక్కెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు, టిడిపి నాయకులు నాగమల్లేశ్వరరావు, కోడెల శివరాం, గుంటూరు పశ్చిమ నుంచి టిక్కెట్ ఆశించి అవకాశం కోల్పోయిన కోవెలమూడి రవీంద్ర, డేగల ప్రభాకర్, మన్నవ మోహన్‌కృష్ణ, దాసరి రాజా మాస్టారు, జనసేన నుంచి బోనబోయిన శ్రీనివాసయాదవ్ తదితరులు కూడా ఎమ్మెల్సీ కావాలని ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు. వీరితో పాటు టిడిపిలో అనేక మంది సీనియర్లు, మాజీ మంత్రులు చాలా కాలంగా ఎటువంటి అవకాశాలూ రాక మౌనంగా ఉంటున్నారు. రాబోయే ఏడాది కాలంలో ఎమ్మెల్సీగా అవకాశం దక్కితే సరే లేదంటే కనీసం రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులైనా కావాలని ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు.

జిల్లాను ప్రగతిపథంలో నడిపేందుకు కృషి

- గుంటూరు జిల్లా నూతన కలెక్టర్ నాగలక్ష్మి
- బాధ్యతల స్వీకరణ అనంతరం పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా పనిచేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో నగరపాలక సంస్థ కమిషనర్‌గా పనిచేసిన జిల్లాకు తిరిగి కలెక్టర్‌గా రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. రాజధాని పరిధిలో జిల్లాలో పనిచేయటం చాలా గర్వంగా ఉందని, బాధ్యతగా పని చేస్తామని అన్నారు. జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటామని చెప్పారు. నూతన కలెక్టర్‌కు జిల్లా ఎస్‌పి తుషార్ డూడీ, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగర కమిషనర్ చేకూరి కీర్తి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి పి.రోజా, జిల్లా అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.నాగలక్ష్మి బుధవారం సాయంత్రం జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా జడ్జి ఛాంబర్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదిలా ఉండగా కలెక్టర్‌ను ఆమె ఛాంబర్‌లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నరసరావుపేటలో నివాసం వద్ద మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్టు

నరసరావుపేటలో వైద్యపరీక్షలు - కోర్టులో హాజరు పర్చేందుకు మాచర్లకు పయనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి/మాచర్ల

దాదాపు నెల రోజుల తర్వాత మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బుధవారం అరెస్టయ్యారు. హైకోర్టులో ముందస్తు బెయిల్ రద్దు చేయడంతో రామకృష్ణారెడ్డిని నరసరావుపేటలో బుధవారం సాయంత్రం పోలీసులు అదుపులోకి తీసుకుని పల్నాడు జిల్లా ఎస్‌పి కార్యాలయానికి తరలించారు. అనంతరం రాత్రి 8 గంటల సమయంలో వైద్య పరీక్షల నిమిత్తం నరసరావుపేట ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఎస్‌పి కార్యాలయానికి తీసుకెళ్లారు. రాత్రి 9 గంటలకు కోర్టులో హాజరు పరిచేందుకు రామకృష్ణారెడ్డిని మాచర్లకు తరలించారు. మాచర్ల జడ్జి ఎదుట హాజరు పరిచేందుకు వెళ్తున్నట్టు పోలీసు వర్గాలు తెలిపాయి.

ఎన్నికల పోలింగ్ రోజున పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంల ధ్వంసం చేస్తున్న వీడియో గతనెల 21న వెలుగులోకి వచ్చింది. 22న ఆయన్ను అరెస్టుకు ఎన్నికల కమిషన్ నుంచి ఆదేశాలు వచ్చాయి. ఆయన అప్పటికే తెలంగాణ ప్రాంతం నుంచి విదేశాలకు వెళ్లేందుకు ▶ 2లో

5 కిలోల మిర్చి విత్తనాలు సీజ్

రెండు దుకాణాల్లో రూ.4.78 లక్షల విత్తన విక్రయాల నిలుపుదల

ప్రజాశక్తి - యద్లపాడు : మండల కేంద్రాలైన యద్లపాడు, నాదెండ్లలోని విత్తన దుకాణాల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. గుంటూరు రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.ఈశ్వర రావు ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ శాఖాధికార్లతో కలిసి రెండు దుకాణాల్లో తనిఖీలు చేశారు. యద్లపాడులోని శ్రీ సాయినాథ సీడ్స్ షాపులో సరైన ధ్రువపత్రాలు లేకుండా హైబ్రీడ్ మిర్చి విత్తనాలు విక్రయిస్తున్నట్లు గుర్తించి రూ.4,31,703 విత్తనాలను సీజ్ చేశారు. నాదెండ్లలోని శ్రీహర్ష సీడ్స్ షాపులోనూ ఇదే తరహాలో విక్రయిస్తున్న రూ.47,250 హైబ్రిడ్ మిరప విత్తనాలను సీజ్ చేశారు. మొత్తంగా రూ.4,78,953 విలువ చేసే 5 కిలోల మిర్చి విత్తనాల విక్రయాలను నిలిపేసినట్లు అధికారులు ప్రకటించారు. తనిఖీల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామచంద్రయ్య, స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు చెబుతున్న కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు

నిబంధనను తీసేయండి.. కనీసం ఒప్పించండి..

- సిసిఆర్‌సి కార్డుల మంజూరులో ఇబ్బందులపై కౌలురైతు సంఘం
- గ్రామ సభలో కౌలురైతుల సమస్యలపై ప్రస్తావన
- జాయింట్ లయబిలిటీ గ్రూపుల ద్వారా రుణాలివ్వాలని విన్నపం
- సానుకూలంగా స్పందించిన పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో వ్యవసాయం సాగు చేస్తున్న వారిలో 70 శాతం మంది కౌలురైతులేనని, అయితే వారికి గుర్తింపు కార్డుల జారీలో ఆటంకంగా ఉన్న భూ యజమాని సంతకం నిబంధనను ఎత్తివేయాలని గ్రామ సభలో అధికారులను కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు డిమాండ్ చేశారు. కనీసం భూ యజమానిని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ఒప్పించి సంతకం చేయించడం ద్వారానైనా కౌలురైతుకు గుర్తింపు కార్డు మంజూరు చేయాలన్నారు. నరసరావుపేట మండలంలోని కేసానుపల్లిలో వ్యవసాయ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో సిసిఆర్‌సి కార్డుల మంజూరుపై ▶ 2లో

మా ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్
స్వర్ణ నాగరాజుకు గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సామాజిక బాధ్యతతో చేస్తున్న సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ కి తాను ఎంపిక కావడంపై తన బాధ్యత మరింత పెరిగిందని మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు స్వర్ణ నాగరాజు అన్నారు. రొంపిచర్ల మండలం మర్రిచెట్టుపాలెం గ్రామానికి చెందిన నాగరాజు కొన్ని నెలల నుండి సామాజిక సేవా, అన్నదాన కార్యక్రమాలతో పాటు ఇటీవల మా చారిటబుల్ ట్రస్టు ప్రారంభించి ట్రస్టు ద్వారా యాచకులకు, పేదలకు ఆకలి తీరుస్తున్నారు. మిత్రులు, దాతల ద్వారా సామాజిక మాధ్యమాల ద్వారా నిధులు సేకరించి ఇద్దరు చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించి ప్రాణం పోశారు. ఒక వైపు జర్నలిస్టుగా మరో వైపు చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన హెచ్ యస్ సి యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో గురువారం నాడు ఆయనకు గౌరవ డాక్టరేట్ అందజేయనున్నట్లు చెప్పారు. సామాజిక బాధ్యతగా మెలగాలని తోటి వారికి సహాయం చేయాలన్న తన తల్లిదండ్రులు రామకోటి సామ్రాజ్యం చెప్పిన మాటలే తనను సేవా కార్యక్రమాల వైపు దృష్టి మళ్లించాయని, వారు భౌతికంగా లేకపోయినా సేవా కార్యక్రమాల రూపంలో వారి ఆలోచనలను బతికిస్తున్నానని అన్నారు. తనకు లభించిన గౌరవ డాక్టరేట్‌ను తన తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నట్లు చెపాపరు. తాను చేపట్టే సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు, సలహాలు, సూచనలు ఇస్తున్న ట్రస్ట్ సభ్యులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ పార్క్,షాపింగ్ కాంప్లెక్స్ లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

మున్సిపల్ పార్క్ లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు శుభ్రంగా ఉండాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణ,మున్సిపల్ కాంప్లెక్సుల వద్ద సదుపాయాల కల్పన, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచె మున్సిపల్ పార్క్ లలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా అమలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్టేషన్ రోడ్డులోని గాంధీ పార్క్, పార్క్ ఎదురుగా ఉన్న కెబిఆర్ షాపింగ్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో మున్సిపల్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.ఈ మేరకు ట్రాఫిక్ పోలీసులు,మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు.పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై,రోడ్ల పై అడ్డదిడ్డంగా వాహనాలను వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా ట్రాఫిక్ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఫొటోలు లేకపోవడం పై అసహనం

ప్రభుత్వం మారినప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఫోటోలు ఏర్పాటు చేయకపోవడం పట్ల ఎమ్మెల్యే అరవిందబాబు అసహనం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం బిసి కాలనీలోని విద్యుత్ సబ్ స్టేషన్ ను తనిఖీ చేశారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని వీడండి

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాల్సిన వార్డు సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు ఆదేశించారు. పట్టణం లోని బరంపేట వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనఖీ చేశారు.ఆ సమయంలో సిబ్బంది లేకపోవడం పై మండిపడ్డారు.

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

జీవితాలను నాశనం చేసే గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పట్టణ డిఎస్పీ జి. గురునాథ్ బాబు అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, హెల్ప్ ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలను విక్రయించే వారిని గుర్తించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దీనికి సంబంధించిన వారిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడం ద్వారా అరికట్టవచ్చని చెప్పారు. అనంతరం విద్యా ర్థులతో ప్రమాణం చేయించారు. అనంతరం పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ శ్రీనివాసరావు , ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ అరుణకుమారి , కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరమ్మ , ఎస్ ఐ సంధ్యారాణి, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె బుల్లిబాబు , టీచర్స్ మస్తాన్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యువత విద్యార్థి స్థాయి నుండే ఉన్నత లక్ష్యం పెట్టుకుని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని 1వ పట్టణ సిఐ చింతం కష్టారెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని మయూరి లాడ్జి సెంటర్ వద్ద నుండి మల్లమ్మ సెంటర్ వరకు చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులతో జాతీయ సేవా పథకం, మాదకద్రవ్యాల నిరోధక కమిటీ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ (మాదకద్రవ్యాలు నిరోధం) పై అవగాహన సదస్సు, అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో 1,2 వ పట్టణ,గ్రామీణ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మాచర్ల రూరల్

మాదక ద్రవ్యాలు వాడకం వలన కలిగే దుష్ప్రభావాల గురించి పట్టణంలోని ప్రభుత్వ ఎస్‌కెబిఆర్ కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం మాచర్ల సెబ్ స్టేషన్ అధికారులు, ఎస్‌కెబిఆర్ డిగ్రీ,జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్, సిబ్బందితో డిగ్రీ కళాశాల వద్ద నుండి రింగ్ రోడ్డు వరకు ప్లేకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల సెబ్ సిఐ కె.పి. కిషోర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు విక్రయించి సొమ్ము చేసుకుందామని కోట్లు గడిద్దామని ఎవరైనా భ్రమ పడి అమాయక యువకులు, విద్యార్థులను ప్రలోభపెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం రింగ్ రోడ్డు వద్ద మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. వ్యాస రచన పోటీలో ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మాచర్ల సెబ్ స్టేషన్ ఎస్ఐ ప్రభాకర్ రావు, మాచర్ల టౌన్ ఎస్ఐ బి. గోపాల్ ఎస్‌కెబీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె. లక్ష్మి కుమారి పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో డిఎస్పీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న చిత్రం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని తాళ్లూరులో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ వెంకటరావు మాట్లాడుతూ బాగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. డ్రగ్స్ కు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. డ్రగ్స్ విద్యార్థుల ఆలోచన శక్తిని నశింప చేస్తుందని అన్నారు.

డయేరియా ప్రభలకుండా చర్యలు

ఎమ్మెల్యే నశీర్ అహ్మద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో డయేరియా ప్రభలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ కోరారు. కమిషనర్‌తో బుధవారం సాయంత్రం ఆయన ఈ అంశంపై చర్చించారు. నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో వస్తున్న డయేరియా కేసులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. తాగునీటి కాలుష్యం లేకుండా చూడాలన్నారు. లీకేజిలు అరికట్టాలన్నారు. అంతకుముందు ఆయన గుంటూరు ప్రభుత్వం ఆస్పత్రిని సందర్శించారు. డయేరియా వార్డులో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రోగులు వచ్చి చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించారు. గుంటూరుకు చెందిన ఇద్దరు బాధితులను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఆయన వెంట జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, టిడిపి నాయకులు కసుకుర్తి హనుమంతరావు తదితరులు ఉన్నారు.

నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ఎస్పీ తుషార్ డూడి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నించినట్టు వార్తలొచ్చాయి. ఎన్నికల కమిషన్ ఉత్తర్వులతో కేసునమోదు కావడంతో ఈయన 23న హైకోర్టును ఆశ్రయించారు. జూన్ 6వ వరకు అరెస్టు చేయవద్దని, ఈ కేసులో ఎటువంటి చర్యలూ వద్దని హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. ఆ తర్వాత ఆయనపై మరో మూడు హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. మే 13న మాచర్ల నియోజకవర్గం పాల్వాయి గేటు వద్ద గల పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన ఆయన వెంటనే ఈవీఎంలను ధ్వంసం చేస్తున్న సమయంలో అడ్డుకోబోయిన టిడిపి ఏజెంటు నంబూరు శేషగిరిరావుపై వైసిపి కార్యకర్తలు దాడి చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కూడా శేషగిరిరావును బెదిరించినట్టు వీడియోలో కన్పించింది. ఈ నేపథ్యంలో ఆయనతోపాటు మరో 15 మందిపై హత్యాయత్నం కేసు నమోదైంది. రెంటచింతలలో మరోమహిళపై హత్యాయత్నంలోనూ రామకృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. రెంటచింతలలో నాగశిరోమణి అనే మహిళపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారని, మే 14న కారంపూడిలో రామకృష్ణారెడ్డితోపాటు ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డి కూడా టిడిపి కార్యాలయంపై దాడి చేసి అక్కడే ఉన్న టిడిపి కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని, అడ్డుకోబోయిన సిఐ నారాయణస్వామిపై హత్యాప్రయత్నం జరిగిందని పిన్నెల్లి సోదరులపై కేసులు నమోదయ్యాయి.తాజాగా రామకృష్ణారెడ్డి అరెస్టు జరిగినా అతని సోదరుడు వెంకట్రామిరెడ్డి పరారీలో ఉన్నారు. గత నెల రోజులుగా ఆయన పోలీసులకు చిక్కడం లేదు. తొలుత వీరిద్దరు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆ తరువాత వీరిని అరెస్టు చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించడంతో వెంటనే రామకృష్ణారెడ్డి హైకోర్టులో బెయిల్ పిటీషన్ దాఖలు చేశారు. హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రామకృష్ణారెడ్డిని నరసరావుపేటలో ఉండాలని కోర్టు ఆదేశించడంతో ఆయన గత 24 రోజులుగా నరసరావుపేటలో ఉంటున్నారు. కానీ వెంకట్రామిరెడ్డి పరారీలో ఉన్నా పోలీసులు ఆయనకోసం సీరియస్‌గా పట్టించుకోవడం లేదు. హైకోర్టు బెయిల్ రద్దు చేయాలని టిడిపి ఏజెంటు నంబూరు శేషగిరిరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు కూడా రామకృష్ణారెడ్డిని ఈవీఎంల ధ్వంసం కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని తప్పుపట్టింది. నరసరావుపేటలో ఓట్ల లెక్కింపునకు అనుమతి నిరాకరిస్తూ ఏజెంట్ల కోసం రామకృష్ణారెడ్డి జిల్లా కేంద్రంలోనే ఉండాలని, మాచర్ల నియోజకవర్గంలోకి ప్రవేశించరాదని హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆయన దాదాపు నెల రోజులుగా నరసరావుపేటలో ఉంటూ రోజూ జిల్లా ఎస్‌పి ఆఫీసులో సంతకం పెడుతున్నారు. బెయిల్ రద్దు కావడంతో రామకృష్ణారెడ్డి గత్యంతరం లేని పరిస్థితుల్లో పోలీసులకు లొంగిపోయారు.

బిసి నవచైతన్య సంక్షేమ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-తెనాలిరూరల్

బిసి ల సంక్షేమానికి కృషి చేస్తూ ఇచ్చిన పదవికి వన్నె తెస్తానని ఎపి నవచైతన్య బిసి సంక్షేమ సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు చట్టు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక స్టేషన్ రోడ్డు బృందావన్ హోటల్‌లో బుధవారం జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మేడిపోయిన గంగా యాదవ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించి ధ్రువపత్రాలు అందజేశారు. సంఘ పట్టణ అధ్యక్షులుగా సిహెచ్ శ్రీనివాస రావు, పట్టణ యువజన అధ్యక్షులుగా విశ్వనాథపల్లి శంకర్ లను నియమించినట్లు అధికారికంగా వెల్లడించారు. గంగా యాదవ్ మాట్లాడుతూ సంఘ ఆచారాలను గౌరవిస్తూ బిసి ల ఐక్యతను దేశ వ్యాప్తంగా చాటాలని అన్నారు. ఆనతరం నూత నంగా ఎంపికైనవారిని సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో యం భీష్మ పాములు, వి.మహేష్, వి నాగ రాజు కె లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనను తీసేయండి.. కనీసం ఒప్పించండి..

(మొదటి పేజీ తరువాయి)

కౌలురైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయ శాఖాధికారి వి.నరేంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కౌల్దార్ల సమస్యలను రామారావు ప్రస్తావించారు. 2011లో వచ్చిన కౌలు రైతుల చట్టాన్ని మార్పు చేస్తూ గత ప్రభుత్వం 2019లో కొత్త చట్టం తెచ్చిందని, భూ యజమాని సంతకం ఫారం-1 లో తప్పనిసరి చేస్తూ చట్టాన్ని మార్చడంతో కౌలు రైతులు గుర్తింపు కార్డులు తీసుకోవడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వం రైతు భరోసాను ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ కౌల్దార్లకే అమలు చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామన్న రూ.20 వేలను సామాజిక తరగతులతో సంబంధం లేకుండా కౌల్దార్లందరికీ ఇవ్వాలని కోరారు. గుర్తింపు కార్డులు వచ్చిన ప్రతి కౌలురైతుకు వడ్డీ లేకుండా బ్యాంకు రుణాలు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఒకే సర్వే నంబరు మీద రెండుసార్లు రుణాలివ్వబోమని బ్యాంకర్లు ఖరాఖండీగా చెబుతున్నారని, భూ యజమాని రుణం పొందినా కౌలు రైతులకు గతంలో మాదిరి జాయింట్ లైబిలిటీ గ్రూపుల ద్వారా రుణాలిచ్చే పద్ధతిని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాఅధికారి ఐ.మురళి మాట్లాడుతూ కౌలురైతు సంఘం సూచనలు రైతులకు మేలు కలిగించేలా ఉన్నాయని, కౌల్దార్లు దరఖాస్తు చేసుకుంటే అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామన్నారు. భూ యజమాని సంతకం లేకుండా దరఖాస్తులు వస్తే సంబంధిత భూ యజమానులతో తప్పనిసరిగా మాట్లాడాలని అవసరమైతే వ్యవసాయ, రెవెన్యూ శాఖాధికారులను ఆదేశించారు. జిల్లాలో గతేడాది 55 వేల సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలని లక్ష్యంకాగా 53 వేలు ఇచ్చామని, ఈ ఏడాది 65 వేల కార్డుల లక్ష్యమని తెలిపారు. నరసరావుపేట ఎడిఎ మస్తానమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం 50 శాతం రాయితీపై ఇస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను సాగుచేయడం ద్వారా భూసారం పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కౌలు గుర్తింపు కార్డు వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. భూమి యజమానులు ఫారం1 మీద సంతకం పెట్టినప్పటికీ యాజమాన్య హక్కులకు ఎలాంటి నష్టం జరగదని, భూ యజమానులు అధికారులకు, కౌలు రైతులకు సహకరించాలని కోరారు.

సాగర్ కుడికాలువ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

నాగార్జునసాగర్ కుడికాలువ ఫరిదిలో పని చేస్తున్నా లస్కర్లు. వర్క్ ఇన్‌స్పెక్టర్ తదితర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని పిడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ కార్య దర్శి కంబాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఉద్యో గుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సత్తెనపల్లి డివిజన్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ మురళీధర్ కు బుధ వారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాస రావు మాట్లా డుతూ వర్క్ చార్జిడ్ మెయింటెనెన్స్ సిబ్బంది నెలవారి జీతంతో కూడిన అన్ని రకాల బిల్లులను చెల్లించాలని నాగార్జునసాగర్ కుడి కాలువ పరిధిలో వర్క్ చార్జిడ్ మెయిన్టేనెన్స్ సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి దీర్ఘ కాలిక సమస్యల పరిష్క రించాలని డిమాండ్ చేశారు. కాలువలకు మెయింటెనెన్స్ సిబ్బంది 1500 మంది లస్కర్లు , వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆపరేటర్లు అవసరం కాగా ప్రస్తుతం 400 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నా రని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ మెయిం టెనెన్స్ 56 మంది అవసరం ఉండగా ప్రస్తుతము 10 మంది డ్యామ్ తోసహా 1100 మంది సిబ్బంది అవ సరమని సదరు ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. 2018 నుండి డిఎ బకాయిలు, ఇంక్రిమెంట్ అరి యర్స్, మెడికల్, రవాణాభత్యం, జిపిఎఫ్ లోన్స్, ఎపిజిఎల్ఎ లోన్స్, పండగ అడ్వాన్లు, యూనిఫాం గత ఐదేళ్ల నుండి ఇవ్వడం లేదని, పెండింగ్‌లో ఉన్న డెత్ క్లెయిమ్స్, రిటైరైన వారు అనేక రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న సైకిల్ అలవెన్స్‌ను వేతనాలతో కలిపి ఇవ్వాలని కోరారు.

ఎన్ఎస్‌పి ఈఈ కి వినతి పత్రం అందజేస్తున్న చిత్రం

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - వినుకొండ : మండలంలోని శివాపురం పంచా యతి రామిరెడ్డిపాలెం గ్రామం జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెం దగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. నూజెండ్ల మం డలం నాగిరెడ్డిపాలానికి చెందిన షేక్ మీరావలి (21), నాసర్ వలి ఇద్దరు ద్విచక్ర వాహ నంపై వినకొండ నుండి వయా అందుగల కొత్తపాలెం మీదుగా నాగిరెడ్డిపల్లి వెళుతున్నారు. మార్గమధ్యంలో రామిరెడ్డి పాలెం వద్ద ఎదురుగా వస్తున్న మినీ పార్శిల్ వాహనం వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో షేక్ మీరావలి అక్కడికక్కడే మృతి చెందాడు. నాసర్ వలికి ప్రాథ మిక చికిత్స అనంతరం గుంటూరుకు తీసుకు వెళ్లారు. వినుకొండ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు_న్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మీరావలి వినుకొండ శ్రీరామ్ చిట్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ లో రికవరీ ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. మీరావలికి గత ఏడాది వివాహం కాగా భార్య నజీ రామ మూడు నెలల గర్భవతి.

దుగ్గిరాలలో దొంగల హల్ చల్

వ్యాపార సంస్థల లక్ష్యంగా చోరీలు

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని రైలు పేటలో మంగళవారం రాత్రి దొంగలు వ్యాపార సంస్థలను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడ్డారు. చుండూరు ఉమా మహేశ్వరరావుకు చెందిన హార్డ్‌వేర్ షాపు, చుండూరు మోహన్ రావుకు చెందిన కిరాణా షాపు ముత్యాల ప్రభాకర్ రావుకు చెందిన కిరాణా షాపులలో అర్ధరాత్రి దొంగతనాలు జరిగాయి. ఈ మూడు వ్యాపార సంస్థల్లో కూడా సీసీ కెమెరాలు ఉన్నాయి.

సెల్ఫోన్ లైట్ వెలుతురులో దొంగతనాలకు పాల్పడి నట్లు రికార్డు అయింది. ఉమామహేశ్వర రావుకు చెందిన షాపులో రూ.4,000 నగదు, రెండు ఇంజన్ ఆయిల్ డబ్బాలు , కిరాణా కొట్టులో రూ.4,000 నగదు, నగదు రెండు సన్‌ఫ్లవర్ ఆయిల్ క్యాన్లు, రెండు బస్తాల కిరాణా సామాన్లు, ముత్యాల చంద్రశేఖర్ కిరాణా కొట్టులో రూ.3,500 నగదు, రెండు దిండ్ల సిగరెట్లు చోరీకి గురైనట్లు తెలిపారు. వీటి విలువ మొత్తం రూ.25,000 వరకు ఉండవచ్చని అంచనా. బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై బి.మహేంద్ర సంఘటన స్థలానికి చేరు కొని సిసి కెమెరాలు పరిశీలించి కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నారు.

'నేను బడికిపోతా' ర్యాలీ

ప్రజాశక్తి-చేబ్రోలు

మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నారాకోడూరు గ్రామపరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల సంయుక్తంగా బుధవారం 'నేను బడికిపోతా' ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో డ్రాప్ అవుట్స్ పిల్లలను పాఠశాలలో చేర్పించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు తెలిపారు. ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. గ్రామంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలలో మౌలిక వసతులు, సౌకర్యాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి-2 రాయల సుబ్బారావు మాట్లాడుతూ బడి బయట వున్న పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత పై గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి ఉంచాలని తెలిపారు. ర్యాలీ అనంతరం నలుగురు డ్రాప్ అవుట్ పిల్లలను నారాకోడూరు పాఠశాలలో చేర్పించారు. పంచాయతి కార్యదర్శి సీతా రామయ్య, ఎన్ సి సి విద్యార్థులు, పి ఎస్ సీతారామయ్య, సిఆర్ పి అన్నామణి ఉపాధ్యాయులు ఎ. శ్రీనివాసరావు,ఎం వెంకటేశ్వరరావు, బుజ్జి, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ

చీలిపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేసినట్లు ప్రధానో పాధ్యాయులు అవ్వారి ప్రభావతి తెలిపారు. గ్రామంలో పని చేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ కాలింత సతీష్ ఆరువేల రూపాయల విలువ గల డ్రాయింగ్ పుస్తకాలు ,కాపీ రైటింగ్ పుస్తకాలు, నోటు పుస్తకాలు,జామెంట్రీ బాక్సులను విద్యార్థులకు ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. పూర్వ విద్యార్థి కోటేశ్వరరావు నుంచి ప్రేరణ పొందిన సతీష్ ఈవిధంగా చేయడం సం తోషకరమన్నారు. తమ గ్రామంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పెద్దలను ఆదర్శంగా తీసుకొని క్రమ శిక్షణతో విద్యార్థులు అభి వృద్ధి చెందాలని ఆకాం క్షించారు. విశ్రాంతి ఉపాధ్యా యులు పులి ప్రభుదాసు పాఠశాల ఉపాధ్యాయులు విజయరాజు సునీత సుజాత పాల్గొన్నారు.

బహిరంగప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు సిటీ, శ్యామలా నగర్ 7వలైను, నారాయణ నిలయం, ఫ్లాట్ నెం.502 కాపురస్తులు గుండుబోయిన వెంకటేశ్వర్లు గారి కుమారుడు అశోక్ గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయు నదేమనగా, నా క్లయింటు పేరుతో ది : 29-12-2022 న విక్రయ దస్తావేజు నెం:20/2023 రుగా యస్.ఆర్.ఒ.పెదకాకాని ద్వారా గుంటూరు డి & సబ్.డి, గుంటూరు గ్రామ బాపతు డి. నెం: 394/ఎలో య.4-50 శెంట్లు దరిమిలా జి.యం.సి. సిటీ ప్లానర్ వారి టి.యస్.ఎ. నెం. 6692/ 2018-19/జి3, ఎఫ్.ఎల్.ఆర్.నెం. 260/2019 ది.01-03-2019 గల ఎండార్స్ మెంటు దాఖలా గుంటూరు గ్రామం తాలూకు డి.నెం. 394/ఎ1లో పడమర దరి చ.గ. 209.3 లు ఖాళీ నివేశన స్థలము కోనుగోలు చేసినారు. అట్టి ఆస్థికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం: 7383/1981 యస్.ఆర్.ఓ. గుంటూరు మరికొన్ని డాక్యుమెంట్లును తీసుకోని ది: 22-06-2024 న పని నిమిత్తం పట్టాభిపురం సెంటరుకు వెళ్ళి జిరాక్స్ కోసం చూచుకోనగా కనిపించలేదు. ఆ చుట్టూ ప్రక్కల ఎంత వెతికిన దొరక లేదు. కావున సదరు దస్తావేజు దొరికిన యడల ఈ క్రింది అడ్రస్ నందు అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.అట్లు కాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయటమైనది.

డాక్టరు చొప్పరపు శ్రీనివాసరావు అడ్వకేట్,
ఆఫీసు:మెడికల్ కాలేజీ రోడ్డు,
గుంటూరు. సెల్: 94915 87101

NOTICE
IN THE COURT OF THE HON'BLE V ADDL. DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.NO: 323/ 2021

Between:
Gajulapalli Tirapathi Rao& Another ... Petitioners
And
Uyyala Venkateswarlu & Others ... Respondents

To,
R-1:: Uyyala Venkateswarlu, S/o.Polaiah, R/o.D.No.11-138,Sunnam Bhattila Road, Gorantla Village, Guntur Rural (Md), Guntur Dist
(Owner of the ASHOK LEYLAND DOST bearing No :AP 39 TP 5296)

పై నెంబరు O.P. లోని పిటీషనర్లు యాక్సిడెంటులో గాజులపల్లి అనిల్‌బాబు @ అనిల్ మరణించినందున నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P. లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీకోర్టు వారు ది:26-07-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 26-07-2024

చుక్కపల్లి రమేష్,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
గుంటూరు.

CHANGE OF NAME

I, SURESH SONAL (old name) resident of Door No. 4-5-27/3, 2/2 Vidya Nagar, Chandramouli Nagar, Guntur, Guntur District, Andhra Pradesh,have changed my name to Sonal (new name) Henceforth I will be known as Sonal (New name)for all purpose.

జనరల్ నోటీసు

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(SENIOR DIVISION):GUNTUR
S.O.P. No. 27 / 2024

Between :
1)Shaik Sultana,W/o.Salam,2)Shaik Shameer Basha, S/o. Salam,3)Shaik Shahid,S/o. Salam,The Petitioners 2 & 3 are being minors rep. by their mother/natural Guardian i.e., 1st Petitioner, Shaik Sultana, W/o. Salam. All are R/o. Door No. 32-8-426, 7th line, Vallurivari Thota, Guntur East, Guntur Dist. .... Petitioners

and

1)The Commissioner, Employment Provident Fund Office, O/o. Regional Office, 2nd floor, Bhavishya nidhi Bhavan, Near Y Junction, behind TSRTC, Prasanthi Nagar, Kukatpalli, Hyderabad, Telangana State - 500 018.
2)Shaik Beebi Jan, W/o. Moulali,R/o. D.No.6-30-123 /8B, 10/5 Lane, Arundal Peta, Guntur City, Guntur District. ....Respondents

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్లు లేటు షేక్ సలామ్ యొక్క డెత్ బెనిఫిట్స్ అయిన ప్రావిడెంట్ ఫండ్ వగైరాలు 1వ రెస్పాండెంట్ వారి వద్ద నుండి పొందుటకు **Succession Certificate** యిప్పించమని పైకోర్టులో పిటిషను దాఖలు చేయగా జనరల్ నోటీసు నిమిత్తం **ది.31-07-2024**కి వాయిదావేసినారు. కావున ఈపిటిషనులో ఎవరికైన అభ్యంతరములు ఉన్నయెడల వాయిదా రోజున **ఉ॥గం॥10-30ని॥**లకు హాజరై వారియొక్క ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదాతేది : 31-07-2024.

వేముల జయపాల్, జవ్వాది శ్రీనివాసరావు
పిటీషనర్ల తరపు అడ్వకేట్స్, గుంటూరు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా,తాడికొండ మండలం, మోతడక గ్రామ కాపురస్తుడు పఠాన్ బాజిత్ ఖాన్ గారి కుమారుడు పఠాన్ మహబూబ్ సుభాని కు చెందిన క్రింది విరములతో కూడిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి.తేది 25-06-2024 న నేను మోతడక నుండి తాడికొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు పని నిమ్మితము వచ్చి తిరిగి వెళ్లుచుండగా ఒరిజినల్ దస్తావేజులు మార్గమధ్యలో జారి పడిపోయినవి ఎంత వెతికినను దొరకలేదు. అమరావతి రిజిస్టార్ ఆఫీసులో 1వ పుస్తకము ద.నెం.233/1981 రు యున్ను, అమరావతి రిజిస్ట్రార్ద ఆఫీసులో ద.నెం. 278/1991 రుగా,రిజిస్టర్ కాబడిన మోతడక గ్రామం తాలూకు ద.నెం.994-4ఎ3బి2రు, య 2-00 శెంట్ల భూమికి సంబంధించినటువంటి ఒరిజినల్ విక్రయ దస్తావేజులు పోయినవి .దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు గాని, ఫోన్ నెంబరుకు గాని తెలియపరచవలసినదిగా కోరుతున్నాను.

ఇట్లు
పఠాన్ మహబూబ్ సుభాని S/o పఠాన్ బాజిత్ ఖాన్
మోతడక గ్రామం, తాడికొండ మండలం
గుంటూరు జిల్లా. ఫోన్ :9948240540

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం, రాజాగారి కోట ఏరియా కాపురస్తుడు కోడెల శివప్రసాదరావు కుమారుడు కోడెల శివరామకృష్ణ అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

నేను ఇండో అమెరికన్ సూపర్ స్పెషాలిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్నాను. సదరు కంపెనీ పేరు మీద గుంటూరు పట్టణం, లాలాపేటలో భవనానికి సంబంధించి రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంటు నెం. 3555/2003 గల ఒరిజినల్ డాక్యుమెంటును నేను ది. 23.06.2024న కెనరా బ్యాంక్, చిలకలూరిపేట బ్రాంచి నందు లోన్ కొరకు దరఖాస్తు చేసే క్రమంలో చిలకలూరిపేట పట్టణం నరసరావుపేట సెంటర్ కు వెళ్ళి జిరాక్సు తీసుకొని మరలా కెనరా బ్యాంక్ దగ్గరకి వెళుతుండగా మార్గం మధ్యలో డాక్యుమెంట్లు పోయినవి.ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రెస్ లేదా 9392707777 నెం. నందు సంప్రదించగలరు.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది

పల్నాడు జిల్లా,నరసరావుపేట పట్టణం, వెంకటరెడ్డి నగర్ R/D.No.13-2-88, కు చెందిన కుందా ప్రకాశరావు S/o దేవదానం అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా నరసరావుపేట రిజిస్ట్రార్ కార్యాలయంలో నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామ పరిధిలో మాగం పుల్లారావు ప్లాట్స్‌లో నేను కొనుగోలు చేసి నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పొందిన డాక్యుమెంట్ నెం.1982/1989 గల ఒరిజినల్ దస్తావేజులు ది.16-06-2024 న నిమిత్తం ఇంటి వద్ద నుండి అరండల్ పేట బ్యాంక్ స్ట్రీట్ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ లో సంప్రదించగలరు. డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగం పరిస్తే చట్ట పరంగా నేను తీసుకునే చర్యలకు బాధ్యులగుదురు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం, రాజాగారి కోట ఏరియా కాపురస్తుడు కోడెల శివప్రసాదావు గారి కుమారుడు కోడెల శివరామకృష్ణ అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నేను శశి ఇన్ఫ్రా కంపెనీలో మేనేజింగ్ పార్ట్నర్ గా ఉన్నాను. కంపెనీ పేరు మీద సత్తెనపల్లి పట్టణంలో మరియు సత్తెనపల్లి మండలంలోని ధూళిపాళ్ళ గ్రామంలో (1)7094/2015, (2) 7095/2015, (3)8216/ 2014, (4) 8217/2014, (5) 8218/2014, (6) 8219/2014, (7) 1156/2015, (8) 1366/1996 గల ఆస్తులు కలవు. వీటికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లతో ది. 23.06.2024న కెనరా బ్యాంక్, చిలకలూరిపేట బ్రాంచి నందు లోన్ కొరకు అవసరమైన పత్రాలను నరసరావుపేట సెంటర్‌లో జిరాక్సు తీయించుకొని బ్యాంక్ దగ్గరకి వెళుతుండగా మార్గం మధ్యలో డాక్యుమెంట్లు కవర్ మార్గం మధ్యలో ఎక్కడో పడి పోయినది.ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రెస్ లేదా 9392707777 నెం. నందు సంప్రదించగలరు.

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి
ఐ.ఎ. 117/2022 ఓ.యస్. 22/2022

బిట్వీన్ :
జలసూత్రం చినపరమయ్య ..... వాది / పిటీషనర్
వర్సెస్
జలసూత్రం ప్రభావతి మరియు ఇతరులు ... ప్రతివాదులు / రెస్పాండెంట్స్

టు
ఆర్1 : జలసూత్రం ప్రభావతి, భర్త : ఉన్నారు, చాకలిస్లోపు, గడియారం స్తంభం సెంటర్, నరసరావు పేట టౌన్, పల్నాడుజిల్లా.
ఆర్2 : జలసూత్రం రాంబాబు తండ్రి : వెంకటేశ్వర రావు, చాకలిస్లోపు, గడియారం స్తంభం సెంటర్, నరసరావుపేట టౌన్, పల్నాడుజిల్లా.
ఆర్ 3 : జూటారి పార్వతి భర్త : వెంకటేశ్వర్లు, చాకలిస్లోపు, గడియారం స్తంభం సెంటర్, నరసరావు పేట టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో వాది దాఖలు చేసిన ఇంజెక్షన్ పిటీషన్ ఐ.ఎ. 117/22 నెంబరులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు కావాలనే కాలయాపన చేస్తూ నోటీసులు తీసుకొనక పోవటం వలన కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా కోర్టువారు నోటీసు పంపడమైనది. కనుక వాయిదా ది. 19-7-2024న మీరు కాని, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో మిమ్మల్ని పరోక్షంగా తీర్మానింపబడును.

(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)

వాయిదా : 19-7-2024

జి.సుధీర్‌కుమార్,
ఎం.పద్మావతి,
అడ్వకేట్స్, నరసరావుపేట.

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి
ఓ.యస్. 22/2022

బిట్వీన్ :
జలసూత్రం చినపరమయ్య ..... వాది
వర్సెస్
జలసూత్రం ప్రభావతి మరియు ఇతరులు ... ప్రతివాదులు

టు
డి1 : జలసూత్రం ప్రభావతి, భర్త : ఉన్నారు, చాకలిస్లోపు, గడియారం స్తంభం సెంటర్, నరసరావు పేట టౌన్, పల్నాడుజిల్లా.
డి2 : జలసూత్రం రాంబాబు తండ్రి : వెంకటేశ్వర రావు, చాకలిస్లోపు, గడియారం స్తంభం సెంటర్, నరసరావుపేట టౌన్, పల్నాడుజిల్లా.
డి3 : జూటారి పార్వతి భర్త : వెంకటేశ్వర్లు, చాకలిస్లోపు, గడియారం స్తంభం సెంటర్, నరసరావు పేట టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీకు ఎన్నిసార్లు దావా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేస్తున్నారని ఉద్దేశ్యంతో పూర్వకము తీసుకొక పోవటం వలన కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు దావా నోటీసులు కోర్టువారు జారీ చేసి వున్నారు. కనుక వాయిదా ది. 19-7-2024న మీరు కాని, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో మిమ్మల్ని పరోక్షంగా తీర్మానింపబడును.

(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)

వాయిదా : 19-7-2024

జి.సుధీర్‌కుమార్,
ఎం.పద్మావతి,
అడ్వకేట్స్, నరసరావుపేట.

యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా పార్థసారథి

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌గా ఎం.పార్థసారథి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వినుకొండ నుండి బదిలీపై ఈపూరుకు వచ్చారు.

సర్పంచిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ధర్మవరపు శ్రీనివాసరావు

బోదులువీడు సర్పంచ్‌గా ధర్మవరపు శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

వెల్దుర్తి మండలం బోదులువీడు గ్రామ నూతన సర్పంచ్‌గా ధర్మవరపు శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు సర్పంచ్‌గా వ్యవహరించిన పంగులూరు కృష్ణవేణి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ధర్మవరపు శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో మందలపు రామకృష్ణ, మాజీ సర్పంచ్ ఆచారి, మల్లయ్య, గుండా కృష్ణమూర్తి ఉన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ప్రజా సంఘాల నాయకులు

భూముల రీసర్వేలో రెవెన్యూ అధికారుల అక్రమాలు

చర్యలు కోరుతూ ఎమ్మెల్యేకు ప్రజా సంఘాల వినతి

ప్రజాశక్తి - వినుకొండ

రీ సర్వేలో ఒకరి భూములు మరొకరి పేరుతో నమోదు చేసి, కోర్టు వివాదాల్లో ఉన్న భూములు ఆన్‌లైన్ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులను బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. వినుకొండ మండలం బ్రాహ్మణపల్లిలో రీసర్వేలో రెవెన్యూ యంత్రాంగం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని, భూమిగల రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 256-బి1లో 45 సెంట్ల గాను 40 సెంట్లు ఆన్‌లైన్‌లో ఎక్కించారని, 256-ఎ1లో 1.50 ఎకరాలకుగాను అదనంగా 8 సెంట్లు నమోదు చేశారని చెప్పారు. ఈ భూమి ప్రస్తుతం వినుకొండ కోర్ట్ వివాదంలో ఉందని తెలిపారు. సర్వే నంబర్ 256-బి2, బి1లో రెండెకరాలకుగాను 4 సెంట్లు తగ్గించారని, సర్వే నంబర్ 220-1-2 లలో 2.40 ఎకరాలకు గాను 20 సెంట్లు తగ్గించారని, సర్వే నంబర్ 48/2ఎ-12లో 1.74 ఎకరాలకుగాను 85 సెంట్లు మాత్రమే ఆన్‌లైన్ చేశారని, 256/ఎ1లో 1.50 ఎకరాలను కోర్డు వివాదంలో ఉన్నా రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్ చేశారని వివరించారు. ఉన్న భూమి కంటే పక్క భూమిని కూడా 8 సెంట్లు అదనంగా ఎక్కించారన్నారు. బాధితులకు న్యాయం చేసి అక్రమాలకు పాల్పడ్డ రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరావు, జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, రజక సంఘం అధ్యక్షులు సురభి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం అధ్యక్షులు వి.కోటా నాయక్ ఉన్నారు.

సాగర్ జలాల విడుదలకు మంత్రి హామీ

- మూడేళ్లలో శాశ్వత తాగునీటి పథకం పూర్తి
- సింగర చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లాలోని తాగునీటి చెరువులను సాగర్ జనాలతో నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణానికి తాగునీరు సరఫరా చేసే సింగర చెరువును మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో నీటిమట్టం తగ్గుతోందని, ఇప్పుడున్న నీరు నెల రోజులకు వస్తాయని చెప్పారు. కృష్ణా రివర్ బోర్డుతో మాట్లాడి సాగర్ నీటతో త్వరలో చెరువులకు తాగునీరు సరఫరా చేయిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారని చెప్పారు. ఫిల్టర్ బెడ్లు శుభ్రంగా లేకపోవడం, లీకేజీ ఉండటం వల్ల కలుషిత నీరు సరఫరా జరుగుతున్నట్లు గుర్తించామని, యుద్ధ ప్రాతిపదికన ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేసి, లీకేజీ మరమ్మతులు చేపట్టి శుద్ధమైన తాగునీటిని ప్రజలకు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. మరమ్మతుల నిమిత్తం ఒక రోజు నీటి సరఫరా నిలిపేస్తారని, దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారానికి రూ.161 కోట్లు కేంద్రం నుండి తెస్తే ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. 70 శాతం కేంద్రం నిధులిస్తే 30 శాతం రాష్ట్ర వాటా చెల్లిస్తే శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారం అయ్యేదన్నారు. మూడేళ్లలో వినుకొండ పట్టణానికి శాశ్వత తాగునీటి పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చెరువుకు వెనుక భాగంలో ఉన్న చెరువును శుభ్రం చేసి, చెరువు మట్టాన్ని పెంచి తాగునీటిని నింపేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, జనసేన నాయకులు ఎన్.శ్రీనివాసరావు, నాగశ్రీను రాయల్, మున్సిపల్ కమిషనర్, డిఇ, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మాచర్ల పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తాం

- ఏడాదిన్నరలోగా ప్రతి ఇంటికీ నీటి కుళాయి
- అక్రమాలపై విచారణ - ఫైళ్లు కనిపించకుంటే కఠిన చర్యలు
- టిడిపి శ్రేణులపై ఈగ వాలినా సహించబోను
- పోలీసుల తీరు మారకుంటే ఇబ్బందులే : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో తాగేందుకు నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి నుంచి ప్రజలను గట్టెక్కించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పట్టణంలోని అన్న క్యాంటీన్ పునరుద్ధరణ ఏర్పాట్లను ఆయన బుధవారం పరిశీలించి మాట్లాడారు. అన్ని గ్రామాలకు తాగునీటి కుళాయిలను ఏడాదిన్నరలో ఏర్పాటు చేస్తామన్నారు. వరికిపూడిశెల, జెర్రీ వాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించి త్వరితగతిన సాగు, తాగునీరు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేయగా ఇప్పటి వరకూ పట్టణానికి చెందిన ఆర్య వైశ్యులు క్యాంటీన్ నడపడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. వైసిపి నాయకులు ఇంకా బుద్ధి మార్చుకోలేదని, టిడిపి శ్రేణులపై ఈగ వాలిన సహించేది లేదని, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కొంతమంది పోలీసులు టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూనే ఉన్నారని, పద్ధతులు మార్చుకోకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనని అన్నారు. టిడిపి నాయకులు సంయమనం పాటించాలని, దీర్ఘకాలికంగా అధికారంలో ఉండాలంటే గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని చెప్పారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తానని చెప్పారు. త్వరలోనే అన్ని ప్రభుత్వ శాఖలపై సమీక్షించి అక్రమాలపై చర్యలు తీసుకుంటామని, అవినీతికి పాల్పడిన గత ప్రభుత్వం తాలూకా ఫైళ్లను కనిపించకుండా చేసినా, కనిపించలేదంటూ సమాధానాలు చెప్పినా సంబంధిత అధికారులను సర్వీసు నుండి తొలగించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కె.దుర్గారావు, వజ్రం నాయక్, మదార్ సాహెబ్, ఎస్.ఎల్లమంద, వి.మురళి, అనంతరాములు, ఎం.వెంకట్రామిరెడ్డి,అనిల్, సురేష్, పుల్లారావు, మొహిద్దిన్‌బాష పాల్గొన్నారు.

అంగన్వాడీల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - గురజాల

సమావేశంలో మాట్లాడుతున్న టి.శ్రీనివాసరావు

అంగన్వాడీల 42 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కొత్త ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన అంగన్వాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాటం సందర్భంగా గత ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించినా అంగన్వాడీలు పట్టుదలతో వ్యవహరించారని, దీంతో దిగొచ్చిన ప్రభుత్వం కొన్ని హామీలను ఇచ్చి జులై నుండి అమలుకు అంగీకరించిందని చెప్పారు. ఈ అంశాలను తాజా ప్రభుత్వం పరిశీలించి వెంటనే అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీలకు కేంద్ర బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, గ్రాడ్యుటీ చేయాలని, కనీస వేతనాల పెంపులో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచాలని కోరారు. ఈ అంశాలపై జులై 10వ తేదీ అంగనవాడి కోర్కెల దినోత్సవం సందర్భంగా అంగన్వాడీలు తమ వాణిని ప్రభుత్వాలకు వినిపించాలని పిలుపునిచ్చారు.

స్కీమ్ వర్కర్లు, కార్మికుల్లో తొలగింపు భయం

- వేధింపులకు పాల్పడే గత ప్రభుత్వం ప్రజల ఛీత్కారాలకు గురైంది
- ఉద్యోగుల్లో ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు ధైర్యం కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - క్రోసూరు

సమావేశంలో మాట్లాడుతున్న రవిబాబు

గ్రామాల్లో ప్రజలకు వివిధ రకాల సేవలందిస్తున్న చిరుఉద్యోగులను తొలగిస్తామనే భయాందోళనలకు గురి చేయటం తగదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు అన్నారు. స్థానిక ఆమంచి విజ్ఞాన కేంద్రంలో బుధవారం జరిగిన సిపిఎం మండల సమావేశానికి ముత్యాల పౌలు అధ్యక్షత వహించారు. రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ, పంచాయతీ కార్మికుల్లో తొలగింపు భయం నెలకొందన్నారు. కొత్తవారిని నియమించుకుంటామని, ఉన్నవారు రాజీనామా చేయాలనే రాజకీయ ఒత్తిళ్లు చేస్తున్నట్లు తెలిసిందని అన్నారు. గత ప్రభుత్వం ఇలా వ్యవహరించబట్టే ప్రజల చీత్కారానికి గురైందనే విషయం తాజా ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు గుర్తించాలని సూచించారు. రాజకీయ వేధింపులకు పాల్పడితే అధికారానికి దూరమవ్వక తప్పదని హెచ్చరించారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పష్టతివ్వాలని, స్కీమ్ వర్కర్లు, కార్మికుల్లో భయాన్ని తొలగించాలని కోరారు. దొడ్లేరు చెరువు మెరక భూములను పెరికపాడుకు చెందిన పేద దళితులు అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారని, ఆ భూముల్లో పొక్లెయినర్ల ద్వారా తవ్వకాలు అన్యాయమని అన్నారు. గతంలో వైసిపి నాయకులు తవ్వకాలకు యత్నించగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిలువరించామని గుర్తు చేశారు. భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌల్దార్లందరికీ గుర్తింపు కార్డులు, పంట రుణాలు, నష్టపరిహారం, సబ్సిడీ, రాయితీలపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు నాలుగైదు వారాలుగా వేతనాలు ఇవ్వలేదని, వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, నాయకులు ఎ.ఆంజనేయులు, సిహెచ్.యేసయ్య, ఎ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డ్రైయినేజీల్లో వ్యర్థాలు వేస్తే చర్యలు తప్పవు

హోటల్ యజమానులకు కమిషనర్ హెచ్చరిక

హోటల్ నిర్వాహకులకు రూ.వెయ్యి జరిమానా

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న ఓ టిఫిన్ అండ్ భోజనం హోటల్ సిబ్బంది తిన్న ఇస్తర్లు, టిఫిన్ ఆకులు, టీ గ్లాసులు వంటి వేస్ట్‌ను డ్రైనేజీలో పోస్తున్న నేపథ్యంలో హోటల్ యజమానుల తీరు... డ్రైనేజీలు దుర్గందానికి నిలయాలు ప్రజాశక్తి దిన పత్రికలో బుధవారం అని వచ్చిన కథనానికి స్థానిక నగరపాలక సంస్థ అధికారులు స్పందించారు. దీంతో అధికారులు బుధవారం హోటల్‌ను సందర్శించి నిర్వాహకులకు వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. దీంతో సమస్యపై స్పందించిన నగరపాలక సంస్థ అధికారులను ప్రజలు అభినందించారు.

మంగళగిరి నగరంలో వివిధ హోటల్స్ యజమానులు భోజనం తిన్న ఇస్తర్లు, టిఫిన్ ఆకులు, టీ గ్లాసులను డ్రైనేజీలో వేస్తున్నారని, దీనివలన డ్రైనేజీలో నీరు పారుదల నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు పలు అంటువ్యాధులకు గురి అవటానికి కారణం అవుతున్నారని, ఆ విధంగా చేసిన వారిపై జరిమానా విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ వి నిర్మల్ కుమార్ హెచ్చరించారు. నగరంలో ప్రతిరోజు పారిశుధ్య సిబ్బంది ట్రాక్టర్స్ వస్తున్నాయని, హోటల్ యజమానులు వేస్ట్‌ను ట్రాక్టర్లలో వేయాలన్నారు. మీ ప్రాంతానికి పారిశుధ్య సిబ్బంది ట్రాక్టర్లు రాని యడల నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు సచివాలయం కార్యదర్శులు తమ పరిధిలో ఉన్న హోటల్ నిర్వాహకులు డ్రైనేజీలో తిన్న ఇస్తర్లు, టిఫిన్ ఆకులు, టీ గ్లాసులు వేసిన యడల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హోటల్ నిర్వాహకులు డస్ట్ బిన్‌లు ఉపయోగించాలన్నారు. నగరంలో పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న ఓ హోటల్ సిబ్బంది తిన్న ఇస్తర్లు, టిఫిన్ ఆకులు, టీ గ్లాసులు డ్రైనేజీలో వేయడంతో వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరిగిందన్నారు. తిరిగి ఇలాంటివి పునరావృతం అయితే పెద్ద మొత్తంలో జరిమానా విధించడంతోపాటు, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే ఈ తరుణంలో యజమానులను హోటల్స్ ను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.



రూ.వెయ్యి జరిమాన రసీదు

పంటకాల్వల్లో పూడికతీతలు వెంటనే చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు మండలంలోని నల్లమడ వాగు, వరగాని దగ్గర ఉన్న మేకల వాగు ఇతర పంట కాలవల పూడికతీత పనులను వెంటనే చేపట్టాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. పెదనందిపాడు మండలంలోని నల్లమడ వాగు, వరగానిలోని మేకల వాగు, ఇతర పంట కాల్వలను సిపిఎం నాయకులు పరిశీలించారు. అనంతరం పాశం రామారావు మాట్లాడుతు పంట కాలువలలో జమ్ము, తూటి కాడ, పిచ్చి కంప దట్టంగా పెరిగి నీటి పారుదలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నా యని చెప్పారు. కొద్దిపాటి వర్షాలు కూడా కాలువలు, వాగులు ఎగదన్ని పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. తెగుళ్లు, చీడపీడలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులు అధికారుల అలసత్వం తో మరింత నష్టపోతున్నారని తెలిపారు. పెదనందిపాడు లోని నల్లమడ వాగులో కూడా ఇంగ్లీష్ తుమ్మ, పిచ్చి కంప పెద్ద ఎత్తున పెరిగాయి అన్నారు. ఈ సంవత్సరం వచ్చిన మిచౌంగ్ తుపాను బీభత్సంతో నల్లమడ వాగు అనేకచోట్ల కట్టలు తెగి పొలాలు ముంపునకు గురి అయ్యాయి అన్నారు. వెంటనే అధికారులు వాగులో పూడికతీత, పిచ్చి కంపను తొలగించి, వాగు కట్టలను పటిష్టపరిచి ముంపు బారి నుండి కాపాడాలన్నారు. 2019లో నల్లమడ వాగు ఆధునికరణకు రూ.326 కోట్లు కేటాయింపులు జరిగాయని, కానీ గత ప్రభుత్వం ఈ పనిని పక్కన పెట్టేసారని పేర్కొన్నారు. వెంటనే ఆ నిధుల కేటాయింపులు జరిపి నల్లమడ వాగు ఆధునీకరణ చేయాలని కోరారు. జిల్లాలో కొండవీటి వాగు, గుంటూరు ఛానల్ ఇతర కాలువల్లో కూడా జంగిల్ క్లియరెన్స్ చేపట్టా లని నీటి పారుదల శాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటశివరావు, రైతుసంఘం మండల ఉపాధ్యక్షులు పోపూరి సుధీర్, నాయకులు జంపని రామారావు, చుక్కా యానాదులు, చెన్నుపాటి సురేంద్ర, దేవరకొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు మండలంలోని మేకలవాగు పరిశీలిస్తున్న పాశం రామారావు తదితరులు

రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి సవితకు వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి : రజకుల అభివృద్ధికి రజక అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి విధివిధానాలు రూపొందించి నిధులు మంజూరు చేయాలని ఎపి రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ తరపున కార్యదర్శి మున్నూరు భాస్కరయ్య ఆధ్వర్యంలో బుధవారం బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కరయ్య మాట్లాడుతూ కూటమి ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధంగా రజకుల అభివృద్ధికి, సంక్షేమానికి నిధులు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. మోడరన్ దోభీఖానాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆదరణ పథకం ద్వారా వృత్తి నిర్వహణకు అవసరమైన పనిముట్లు వెంటనే ఇవ్వాలని కోరారు. 50 ఏళ్ల దాటిన రజక వృత్తిదారులకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రజకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి తగు చర్యలు చేపడతామని హామీనిచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర కోశాధికారి వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు లింగాల నిర్మలమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు సుబ్బారావు, పి.శ్రీనివాస్, పాండురంగారావు, ఎం.సుబ్బారావు, ఎన్.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మంత్రికి వినతి పత్రం ఇస్తున్న మున్నూరు భాస్కరయ్య, వల్లభాపురం వెంకటేశ్వరరావుతదితరులు

మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అందివచ్చిన ప్రతి అవకాశాన్ని తమ అభివృద్ధి కోసం అందిపుచ్చుకోవాలని ఎంబివికె బాధ్యులు కె.స్వరూపరాణి అన్నారు. బుధవారం తాడేపల్లి మహిళా నైపుణ్య కుట్టు శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఐద్వా పట్టణ అధ్యక్షులు దొంతిరెడ్డి విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. స్వరూపరాణి మాట్లాడుతూ రాజకీయాలలో కూడా మహిళలు రాణించాలన్నారు. చట్టసభల్లో ఆ మేరకు రిజర్వేషన్లు కల్పించి అమలు చేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని చెప్పారు. టైలరింగ్‌లో అనేక రకాల మార్పులు, మోడల్స్ వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకోవడం ద్వారా మెరుగైన ఉపాధి సాధించవచ్చుని చెప్పారు. లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగితే నైపుణ్యాలు పెంచుకోవడానికి ఉపయోగపడుతుందని వెల్లడించారు. పెరిగిన ధరలు, ఇతర అవసరాల రీత్యా భార్యాభర్తలు పని చేస్తేనే కుటుంబాలు గడిచే పరిస్థితికి నెట్టబడ్డామని చెప్పారు. మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడితే సమాజంలో కూడా కొంత గౌరవం వస్తుందని తెలిపారు. పురుషాధిక్య సమాజంలో నేటికీ మహిళలను చిన్నచూపు చూడటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంత పంచాయతీ కార్యదర్శి వై.మల్లారెడ్డి మాట్లాడుతూ మనిషి నుంచి దొంగిలించలేదని విద్య మాత్రమేనన్నారు. కుట్టు శిక్షణా కేంద్రం ద్వారా శిక్షణ పొందిన మహిళలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మరో విశ్రాంత ఆర్‌టిసి ఉద్యోగి దశరథరామిరెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజంలో మరింత అభివృద్ధి చెంది రాణించాల్సిన అవసరముందన్నారు. కుట్టు శిక్షణా కేంద్రం ఆర్గనైజర్ గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని నైపుణ్యాలు వారిలో పెంచేందుకు తాడేపల్లి విజ్ఞాన కేంద్రం పని చేస్తుందని చెప్పారు. కుట్టు మిషన్ రంగంలో వేల నుంచి లక్షలాది రూపాయలు సంపాదించే అవకాశాలున్నాయని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వివిధ రకాల మోడల్స్‌ను అందిపుచ్చుకోవాలని కోరారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి విజ్ఞాన కేంద్రాల ద్వారా చిత్రలేఖనం, వ్యాసరచన తదితర పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే విధంగా పిల్లలకు వారికి నచ్చిన విభాగాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి రేక కోటేశ్వరరావు, కుట్టు శిక్షణ నిర్వాహకులు సుజాత, బిట్రా రామారావు, సిహెచ్.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె స్వరూపరాణి

మంగళగిరి పట్టణ సిఐగా వినోద్ కుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా వినోద్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మంగళగిరి పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్లతో పాటు తాడేపల్లి పోలీసు స్టేషన్లో ఎస్ఐ గా భాద్యతలు నిర్వర్తించి, తమదైన శైలిలో ప్రజలతో పాటు ఉన్నతాధికారుల మన్ననలు పొందిన వినోద్ కుమార్ ఇటీవల సీఐ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

కేన్సర్ స్క్రీనింగ్ సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక మెడికల్ కాలేజిలో జిల్లాలోని వైద్యాధి .కారులు, యంఎల ్హెచ్‌పి లు, ఆరోగ్య కార్యకర్తల కు సబ్ డిస్ట్రిక్ట్ లెవల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌పై ఏర్పాటు చేసిన మూడో విడత శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ డాక్టర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ స్త్రీలలో బ్రెస్ట్, సర్వైకల్, నోటి క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించటం ఎలా అనే అంశంపై శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన వారు ఇంటింటి సర్వేలో వ్యాధి లక్షణాలకు సంబంధించి ఆరు ప్రశ్నల పత్రాన్ని తీసు కెళ్లి గృహ సందర్శనలో ప్రశ్నలు అడిగి, వారి సమాధానాలకు అను గుణంగా క్యాన్సర్ కేసులు గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫ్ చేయాలన్నారు. తర్వాత రోగి పరిస్థితిని బట్టి పైస్థాయి ఆసుపత్రులకు రిఫ్ చేసి, చికిత్స అందించటం జరుగుతుందన్నారు. శిక్షణలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ రాఘవేంద్రపాటిల్, ఎన్‌సిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు, డిపిఎంఒ డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ ఈ.అన్నపూర్ణ, ఎన్‌సిడి కల్సల్టెంట్ గిరిధర్ పాల్గొన్నారు.

తిరుమలేష్‌ను అభినందిస్తున్న అధికారులు

డిసిఇబి కార్యదర్శిగా తిరుమలేష్

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లా సాధారణ పరీక్షల మండలి(డిసిఇబి) కార్యవర్గ సమావేశం జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ అధ్యక్షతన బుధ వారం స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న డిసిఇబి కార్యాల యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి పరిశీలించటానికి డీసీఈబీ సహకారంతో విద్యా పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేయాలని, ఈ బృందాలు నెలకు కనీసం రెండు సార్లు మండలంలో పాఠశాలలను సందర్శించాలని సూచించారు. పాఠశాలల్లో డయేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా చూడాలని, పర్యవేక్షక అధికారులు అక్కడ పరిశుభ్రత, నీరు తదితర అంశాలను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని సూచించారు. గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు మాట్లాడారు. డీసీఈబీ కార్యదర్శి ఎ.తిరుమలేష్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం పాఠశాల విద్య పురోగతికి కృషి చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా పూర్వ కార్యదర్శి జి.లలితప్రసాద్‌కు, నూతన కార్యదర్శి తిరుమలేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా మాజీ మేయర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు జన్మదిన వేడుకలు సత్తెనపల్లిలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని నాగన్న కుంటలో టిడిపి నాయకులు మల్లాల నరసయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. విజయవాడ డాక్టర్ వైవి రావు హాస్పిటల్స్ వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వైవి రావు 93 మంది రోగులకు గుండె పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు .ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీనివాసరావు వైద్య సిబ్బంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. టిడిపి ప్రజా వేదికలో మాజీ మేయర్ కన్నా నాగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బర్తడే కేక్ కట్ చేసి నాగరాజు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. పరివర్తన ఆశ్రమ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆతుకూరి నాగేశ్వరరావు, రాంబో బడే తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల కేంద్రమైన ముప్పాళ్లలో సత్తైనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తనయుడు, గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు పుట్టినరోఉ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి మండల కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు. చాగంటివారిపాలెంలో జనసేన నాయకులు కోటా తిరుమల, ముప్వ రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి.. బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ హకీం,షేక్ కాశీం,షేక్ మాభుసుభాని, నాము శివ,పఠాన్ మాబు,అబ్దుల్ మజీద్,కందుల మనోజ్,షేక్ మోలాలి,పఠాన్ లీలాఫర్, అల్తాఫ్, చెల్లి ముసలయ్య,చిన్న చంటి పాల్గొన్నారు.

కౌలు కార్డులు ఉంటేనే ప్రభుత్వ ప్రయోజనాలు

ప్రజాశక్తి-ఈపూరు

పొలాన్ని కౌలుకు సాగు చేసే రైతులకు కౌలు కార్డులు ఉంటేనే ప్రభుత్వం అందించే ప్రయోజనాలు చేకూరతాయని ఏవో ఆర్ రామారావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు ఆర్బికేలో రైతులకు బుధవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ భూ యజమాని కౌలు రైతుకు కౌలు కార్డు మంజూరుకు సహకరించాలని, దాని వలన భూ యజమానికి నష్టం వాటిల్లదని, ఈ కార్డు కాల పరిమితి 11 నెలలు మాత్రమేనని అన్నారు. కౌలు కార్డుపై రాయితీతో విత్తనాలు, ఎరువులు పొందవచ్చన్నారు. నష్ట పరిహారం కోసం పంట వివరాలను ఆన్లైన్లో నమోదు (ఈ క్రాప్), పంట రుణాలు, మద్దతు ధరపై పంట కొనుగోలు చేస్తామన్నారు. ఆర్బికెలలో పచ్చి రొట్ట విత్తనాలు 50 శాతం రాయితీతో అందుబాటులో ఉన్నాయన్నారు.

తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుపెట్టుకుని

పట్టుదలతో చదవండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో మౌలిక వసతుల కల్పన, వాటి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండల పరిధిలోని మురికిపూడిలో బుధవారం జడ్పీ పాఠశాలలో జరిగిన స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్తమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తనకు తొలి ప్రభుత్వ కార్యక్రమం ఇదేనని, విద్యార్థులకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. విద్యార్థులంతా తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుపెట్టుకుని.. కసి, పట్టుదలతో చదివి వారి కుటుం బాలకు అండగా నిలవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాధ్యమైనన్ని ఎక్కువ నిధులు తీసుకొచ్చి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు పాటు పడాలని సూచించారు. విద్యా కిట్లపై జగన్ ఫొటో ఉన్నా సమయానికి అందివ్వాలనే ఉద్దేశంతో పంపిణీ చేయమని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు తన గొప్ప మనసును చాటుకున్నారని కొనియాడారు. ఇదే సమయంలో జగన్పై ఆయన విమర్శలు కూడా చేశారు. జగన్కు ఫొటోల పిచ్చి తప్ప పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించలేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్, విద్యాశాఖ మంత్రి లోకేష్ నాయకత్వంలో త్వరలోనే పాఠశాలల రూపురేఖలన్నీ మారబోతున్నా యన్నారు. అనంతరం పాఠశాలల్లో విద్యా బోధన, మౌలిక వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

మురికిపూడిలోని జడ్పీ పాఠశాలలో స్కూల్ కిట్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు

పుస్తకాలు,బ్యాగ్ లు పంపిణీ

ప్రజాశక్తి-విజయపురిసౌత్

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు,స్కూల్ బ్యాగ్ లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు బసివిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు.విద్యార్థులు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ టిడిపి అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు,హెచ్ ఎంకె.కాంతారావు,మైలపల్లి అప్పల రాజు, ఆడెపు కోటయ్య,ఎరిపల్లి వెంకటేశ్వర్లు, తోటకూర పరమేశ్వరావు,సత్తిబాబు,కట్టారాజు,ఊరే మార్క్,షేక్ మస్తాన్,సిహెచ్ అప్పలరాజు, షరీఫ్, రాంచంద్, నూక రాజు, నర్సింహులు,యేసు,ఉపాధ్యాయులు కోట్ల కోటేశ్వర రావు, యు.లక్ష్మీ, మల్లికార్జునరావు పాల్గొన్నారు

విజయపురిసౌత్‌లోని ఉన్నత పాఠశాలలో..

పెదకూరపాడులోని ఎంపిపిఎస్‌హెచ్‌డబ్ల్యు స్కూల్‌లో..

జ్ఞానం పెరిగితే ఆలోచన మారుతుంది

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఎంపిపిఎస్హెచ్డబ్ల్యు స్కూల్లో 'నేను బడికి పోతా' కార్యక్రమం నిర్వహించారు. 'పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు బడిలో' అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథి గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకుంటేనే జ్ఞానం పెరుగుతుందని, జ్ఞానం పెరిగితే ఆలోచన మారుతుందని, ఆ ఆలోచనే విద్యార్థుల ఎదుగుదలకు కారణ మవుతుందన్నారు. అందరూ ఉన్నత చదువులు చదవా లని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి సత్యనారా యణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు కూడా సహ కరించాలని, అందరూ సమిష్టి కృషి చేస్తే పాఠశాల అబివృద్ధి జరుగుతుందని అన్నారు. కార్య క్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఉపాధ్యాయులు నెహ్రమతుల్లా, అనిత కుమారిపాఠశాల తల్లిదండ్రుల,కమిటీ చైర్మన్ తాళ్లూరి స్వాతి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదు పెంపునకు 'విద్యా ప్రవేశం'

ప్రజాశక్తి-నకరికల్లు

'నేను బడికి పోతా'లో భాగంగా మండలంలోని చేజర్లలోని ఎస్‌విఎస్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుని షేక్ పాహీం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడానికి విద్యాప్రవేశం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'నేను బడికి పోతా' ద్వారా గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించి విద్యా కిట్లను పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక వసతులు ఉన్నాయని వాటిని వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గేరా. మోహన్ రావు, పఠాన్ మాలిక, చెరుకూరి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్వలి, ఎసిహెచ్ వెంకట్రావు, బి. సుందరరావు, షేక్ గౌస్ పాల్గొన్నారు.

నకరికల్లులోని ఎస్‌విఎస్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ

పే స్కేల్ కోసం వీఆర్ఏలు ఐక్యంగా పోరాడాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వీఆర్ఏలందరూ ఐక్యమత్యంతో పేస్కేలు సాధన కొరకు అందరూ కృషి చేయాలని విఆర్ఎం సంఘం గౌరవ అధ్యక్షులు గుంటూరు మల్లేశ్వరి అన్నారు. ఈ మేరకు గురువారం పల్నాడు జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా స్థాయి సమావేశం స్థానిక సత్తెనపల్లి కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు షేక్ బందగి సాహెబ్ అధ్యక్షత వహించారు. మల్లేశ్వరి మాట్లాడుతూ తెలంగాణ మాదిరి విఆర్ఎల ను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. గత ప్రభుత్వంలో విఆర్ఎలకు చాలా అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో అయినా విఆర్ఎలకు పే స్కేలు అమలు చేయాలని, అర్హత ఉన్న వారికి వీఆర్వోగా ప్రమోషన్ ఇవ్వాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ విఆర్ఎగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో రైతు సంఘం నాయకులు గద్దె చలమయ్య వీఆర్ఏల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందరాజు పాల్గొన్నారు.

సమావేశంలో గుంటూరు మల్లేశ్వరి, గద్దెచలమయ్య, షేక్ బందగి సాహెబ్

భోజనం ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-సత్తెనపల్లిరూరల్

సత్తెనపల్లి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 250 స్టీలుప్లేట్లు బుధవారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు దాసరి

కోటేశ్వరరావు కె.వెంకటరత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బసవరాజు ఉపాధ్యాయులు ఎన్. సునీల్ చంద్రిక, ఎం.రామిరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం : డిఎస్‌పి

ప్రజాశక్తి - తెనాలి

మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై పోలీసుల నిఘా ఎప్పుడూ ఉంటుందని, అసాంఘిక కార్యకలాపాలను ఉక్కు పాదంతో అణిచివేస్తామని డిఎస్పి ఎం రమేష్ అన్నారు. పట్టణ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఐ ఎ సుధాకర్ ఆధ్వర్యంలో రౌడీషీటర్లు, గంజాయి కేసులలో పాత నేరస్తులు, అనుమానితులకు కౌన్సి లింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రజలకు హాని కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో ప్రజా శ్రేయస్సు కోరి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా వారితో ప్రతిజ్ఞ చేయించారు.

మాట్లాడుతున్న జడ్జి పవన్ కుమార్

తెనాలిలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఎస్‌పి ఎం రమేష్

ప్రజాశక్తి తెనాలి : పాఠశాల దశలోనే విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా ఎదగాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ ఆర్ కె అండ్ కేఎస్ఆర్ గుప్తా డిగ్రీ కళాశాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్నేహితులను కలిగి ఉండాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకూడదన్నారు. గంజాయి, నల్లమందు వంటి వాటి వినియోగంలో విద్యార్థులు ఉండటం ఆందోళనకరంగా ఉందన్నారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపల్ గోగినేని విజయకృష్ణ, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది వై అనిల్ కుమార్ మహబూబ్ పాల్గొన్నారు.

స్థానిక బుర్రిపాలెం రోడ్డు లోని ఎఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లోఅంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హ్యాపీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ వి. పవని ప్రియాంక, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ అధికారులు కె కళ్యాణ చక్రవర్తి, ఐపీఎఎస్ఎఫ్ మెంటార్స్ వై.ఫణి కృష్ణ తదితరులు ప్రసంగించారు.

ప్రజాశక్తి మంగళగిరి

ఎస్ఇబి ఆధ్వర్యంలో అంతర్జా తీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా బుధవారం మంగళగిరి నగరంలోని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద విద్యార్థిని విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఇ బి గుంటూరు ఎడిషన్ ఎస్పి ఎం వెంకటేశ్వరావు విద్యార్థుల చేత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్ కష్ణ కిషోర్ రెడ్డి సిఐ ప్రసన్న లక్ష్మి వి టి పి మరియు డి ఎల్ బి డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మంగళగిరిలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

మాదకద్రవ్యాలపై స్టెప్ ఆధ్వర్యంలో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు :యువజన సర్వీసుల శాఖ- స్టెప్ ఆధ్వర్యంలో కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిజిహెచ్ నార్కోటిక్స్ కౌన్సెలింగ్ సెంటర్ సైక్రియాటిస్ట్ డాక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ సమాజంలో జరిగే విషయాల గురించి విద్యార్థులకు వివరిస్తూ, మాదక ద్రవ్యాల వాడకం, అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్ యస్.ప్రియాంక, కిట్స్ ప్రొఫెసర్ డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, భవిష్యత్ గురించి సరైన మార్గం ఎంచుకోవాలని కోరారు. స్టెప్ మేనేజర్ బి.రాధిక మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్టెప్ అధికారులు సి.హెచ్.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చంద్రారెడ్డి తదితరులు ప్రసంగించారు.

సెయింట్ ఆన్స్ అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా బుధవారం ఎన్‌సిసి, ఎస్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ సంధ్య టి ప్రారంభించి, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యాంటీడ్రగ్స్ నినాదాలతో కూడిన ప్లకార్డులను విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. జి.బాలశౌరెడ్డి, ఐ.ఆదిలక్ష్మి, కె.సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

దుండి కాల్వ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర

ప్రజాశక్తి - పొన్నూరు

నియోజకవర్గంలోని పంట, మురుగు కాలువల అభివృద్ధి పనులు రైతులకు అప్పగించాలని సంబంధిత అధికారులను ఆదేశించామని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ వెల్లడించారు. బుధవారం పొన్నూరు మండలం ములుకుదురు గ్రామ శివారులో గల చుండూరు పల్లి చెక్ పోస్ట్ వద్దగల చుండూరుపల్లి డ్రెయిన్ (దుండి కాల్వ మెట్ట డ్రెయిన్) అభివృద్ధి, శాశ్వత మరమ్మతు పనులను ఆయన రైతులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పంట, మురుగు కాలువల శాఖ అధి కారులతో సమీక్షించి నీటిపారుదలకు అవరోధం కలగకుండా కాలువల్లో గుర్రపు డెక్క, తూటికాడను తొలగించాలని కోరామన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుండి మురుగు కాలువల మరమ్మతులు చేయకపోవడంతో రైతాంగం భా గా నష్ట పోయారని చెప్పారు. చుండూరుపల్లి మురుగు కాలువ నుండి చిన్న ఇటికంపాడు వరకు సుమారు మూడు కిలోమీటర్లు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో బాపట్ల డ్రైనేజీ ఏఈ ఏఈ ఓ రమేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, రైతు నాయకులు మాదాల వెంకటేశ్వరరావు, జడవల్లి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

డయేరియాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో ఆయా అనుబంధ శాఖల అధికారుల తో "స్టాప్ డయేరియా క్యాంపెయిన్- 2024" లో భాగంగా బుధవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కార్పొరేషన్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. గౌతమ్ బుద్ధ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. మీ ఆరోగ్య భద్రత మీ భాద్యత అంటూ నినాదాలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ డయేరియా (అతిసార వ్యాధి) నియంత్రణ ర్యాలీ ద్వారా ప్రజలలో అవగాహన కల్పించటమే ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. డయేరియా వంటి వ్యాధుల పై నగర ప్రజలందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డయేరియా లక్షణాలని ఎవరు నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలనినగర ప్రజలను కోరారు. ఓఆర్ఎస్ సాయంతో ఈ అతిసార వ్యాధుల్ని మెరుగ్గా ఎదుర్కో వచ్చని ఓఆర్ఎస్, జింక్ విని యోగంపై ప్రజలకు అవగాహన కలిపిస్తామని తద్వారా డయేరియా వ్యాదిని అరికట్టే దిశగా చర్యలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ ర్యాలీలో సుపెరిండెంట్ ఇంజినీరు నాగ మల్లేశ్వరరావు ,పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వినోద్ కుమార్ ,డిప్యూటీ కమిషనర్ బి. శివా రెడ్డి ,అస్సిస్టెంట్ కమిషనర్ లక్ష్మి పతి రావు, నగరపాలక సంస్థ సిబ్బంది,మెడికల్ ఆఫీసర్లు,ఎఎన్ఎమ్ లు ,సచివాలయ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది,ఆశా వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కమిషనర్ తదితరులు

30న గుంటూరులో రామస్వామి వర్ధంతి సభ

ప్రజాశక్తి - పొన్నూరు

చెమటోడ్చి పని చేసే వ్యవసాయ కార్మికులకు ఉపాధి, కనీస కూలీ కోసం నిరంతరం కృషి చేసిన ఘనత కాబోతు రామస్వామికే దక్కుతుందని వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కాబోతు. ఈశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఐలాండ్ సెంటర్లో కాబోతు. రామస్వామి వర్ధంతి కి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. రామస్వామి 68వ వర్ధంతి 30వ తేదీన గుంటూరు కొత్తపేటలో సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని, అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని పిలుపు నిచ్చారు. రామస్వామి వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు చేసి వేల సంఖ్యలో కూలీలను సమీకరించి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారని, కూలి రేట్లుపెంపు సాధించారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుర్రంకొండ సత్యానందం, షేక్.గౌస్, అరేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు... అండగా ఉంటా : లోకేష్

ప్రజాశక్తి-తాడేపల్లి

సమస్యలతో కొట్టుమిట్లాడుతున్న వారు అధైర్యపడొద్దని, అండగా ఉంటానని మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ హామీనిచ్చారు. తమ సమస్యలు విన్నవించేందుకు బుధవారం ఉండవల్లిలోని లోకేష్ నివాసం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్‌కు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు తమకు ప్రస్తుతం రూ.3 వేలు గౌరవ వేతనం ఇస్తున్నారని, పెరిగిన ధరలతో చాలడంలేదని తమకు గౌరవ వేతనం పెంచాలని లోకేష్‌కు అర్జీ అందజేశారు. పాఠశాలల్లో రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనాలు ఇవ్వడంలేదని, అందుకు వినియోగించే గ్యాస్ బండకు కూడా తామే డబ్బులు చెల్లించాల్సి వస్తుందని వాపోయారు. చినకాకానికి చెందిన సీతారామయ్య, ఓబులమ్మ (వికలాంగులు) తమకు పింఛను మంజూరు చేయాలని కోరారు. మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు, ఉండవల్లికి చెందిన ఆళ్లపాటి సురేష్, సీతానగరంకు చెందిన ఎస్.రమేష్ తమను అదుకోవాలని అర్జీలు అందజేశారు. 2022లో వెలువడిన 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎపి నిరుద్యోగ యువత లోకేష్ వినతిపత్రం అందజేశారు. విశాఖపట్నం దగ్గర కొమ్మాది గ్రామంలో నకిలీ సర్టిఫికెట్లతో పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సన్యాసిరావుపై చర్యలు తీసుకోవాలని విశాఖపట్టణంకు చెందిన ప్రవీణ్‌కుమార్ కోరారు. తాడికొండకు చెందిన విజయకుమారి, మంగళగిరికి చెందిన కృష్ణచైతన్య సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆశ వర్కర్లు లోకేష్‌కు అర్జీ అందజేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

మంత్రి లోకేష్‌కు మోటార్ టెక్నీషియన్ వర్కర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

మోటార్ టెక్నీషియన్ వర్కర్స్ యూనియన్ ఆటోనగర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ విద్యాశాఖ, నారా లోకేష్ కు తమ సమస్యలను పరిష్క రించాలని బుధవారం విన్నవించుకున్నామని ఆ యూని యన్ అధ్యక్షులు అబ్దుల్ ఖాన్ తెలిపారు. మంగళగిరి నగరంలోని మంగళగిరి ప్రెస్ క్లబ్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో అబ్దుల్ ఖాన్ మాట్లాడుతూ మా సమస్యలను విని నారా లోకేష్ పరిష్కరి స్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. చేతివత్తులు చేసుకునే సుమారు 200 మంది ఆటోనగర్ లో పనిచేస్తున్నామని రిజిస్ట్రేషన్ కు మేము అడ్డుపడుతున్నామని కొందరు మాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కూడా మేము ఎదుర్కొంటున్న మా సమస్యలను ఎవరు పరిష్కరించలేక ఇబ్బందులు పడుతున్నామని నారా లోకేష్ మాకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఖాన్ తెలిపారు. ఈ సమావేశంలో మోటార్ టెక్నీషియన్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు షేక్ అజీమ్,దాసరి సత్యన్నారాయణ, కోశాధికారి, మొగల్ ఉమర్ సెక్రెటరీ, షేక్ షమీ ముల్లా, రమేష్ చెరుకుపల్లి, సురేష్ జల సూత్రం సుధాకర్ , షేక్ మౌలాలి, గఫార్, మోహిద్దీన్ , తదితరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలి

మేయర్ కావటి శివనాగ మనోహరనాయుడు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరం శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల అభివద్ధికి కృషి చేయాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు నగర పాలక సంస్థ యస్ఈని ఆదేశించారు. బుధవారం యస్.ఈ యం.శ్యాంసుందర్ మేయర్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలని, ముఖ్యంగా తాగునీరు, వీధి దీపాలు, రోడ్లు, మురుగునీటి కాల్వల వ్యవస్థ పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల నిర్వహణలో నగరంతో పాటు నగరపాలకసంస్థలో విలీనమైన గ్రామాలు, శివారు ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

మేయర్‌ను కలిసిన జిఎంసి ఎస్ఈ

డిజిపికి శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన ఎపిఎస్ ఆర్టీసి విసి అండ్ ఎండి ద్వారకా తిరుమలరావును ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సులో ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ భార్యా, భర్తకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ విషయంపై ఆర్టీసి ఎండి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఎండిని కలిసిన వారిలో నాయకులు కానాల గంగాధరరావు, కె.కోటేశ్వరరావు, బిడిఆర్ రెడ్డి, వైఎస్ స్వామి తదితరులు ఉన్నారు.

తిరుమలరావుకు బొకే, వినతిపత్రం అందజేస్తున్న గంగాధరరావు, తదితరులు

మాట్లాడుతున్న ఉమాశంకర్‌రెడ్డి

కళ్లం కాలేజీలో డిప్లొమా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

కళ్లం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో డిప్లొమా మొదటి సంవత్సరం విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరంలో తరగతులు బుధవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ డిప్లొమా సంబంధిత కోర్సులలో కంప్యూటర్‌సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్‌లలో ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నిర్వహించిన అవగాహన సదస్సులో కళాశాల చైర్మన్ కళ్ళం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి విద్య, ఉపాధి కల్పన ముఖ్య ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి మాట్లాడుతూ డిప్లొమా విద్యార్థులకు ప్రస్తుత కార్పొరేట్ కంపెనీలలో ఉపాధి అవకాశాలకు అవసరమయ్యే సాంకేతిక విద్యను అందిస్తున్న ఏకైక కళాశాల తమది అని చెప్పారు. ఈ సదస్సులో కళాశాల డైరెక్టర్ డాక్టర్ యం.ఉమాశంకరరెడ్డి తెలిపారు.కళాశాల ఉపాధి కల్పన అధికారి డాక్టర్ పి.ఎల్.మాధవరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

హైటెక్ బస్సుల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణం లోని ఆర్టీసీ బస్టాండులో ఆర్టీసీ డీఎంతో కలిసి రెండు హైటెక్ బస్సుల్ని ప్రారంభించారు. గత ప్రభుత్వం ప్రజల అవస్థల్ని కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. డొక్కు బస్సులతోనే కాలం నెట్టుకొచ్చారే తప్ప బస్సులు కొనుగోలు చేసి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలనే ఆలోచన ఏనాడు చేయలేదన్నారు. చివరికి ఆర్టీసీ టికెట్ ఛార్జీలు పెంచడం వారి దుర్మార్గ పాలనకు నిదర్శనమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కాలుష్య రహితమైన ఎలక్ట్రిక్ బస్సుల వినియోగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, టీడీపీ నాయకులు కపిలవాయ విజయ్ కుమార్,పూదోట రాయన్న పాల్గొన్నారు.

నూతన బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నూతన కలెక్టర్‌కు పలువురు అభినందనలు

ఎపిజిఇఎ, ఎపిఎన్‌జిఒ అసోసియేషన్‌లు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు : నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.నాగలక్ష్మిని కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో నగదు రహిత వైద్యం అందజేసే విధంగా కషి చేయాలని, సాధారణ ఎన్నికలు-2024లో పనిచేసిన ఉద్యోగులకు రెన్యుమరేషన్ చెల్లించాలని ఈ సందర్భంగా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లా షాఖాదరి, జిల్లా కోశాధికారి పోతురాజు, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి పెదరత్తయ్య, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సుమిత్రదేవి, సహ అధ్యక్షురాలు హేమలత ఉన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు :జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.నాగలక్ష్మిని కలెక్టర్ చాంబర్‌లో ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టిపల్లి సతీష్‌కుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్ నాగలక్ష్మికి పూలబొకే అందచేస్తున్న ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు

కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎపిజిఇఎ నాయకులు

తాగునీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలకసంస్థ పరిధిలో తాగునీటి సరఫరా జరిగే సమయంలో నీటి నమూనాలు విరివిగా తీయాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరాను గుర్తిస్తే తక్షణం ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకురావాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగర కమిషనర్ జిఎంసి ప్రధాన కార్యాలయంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి తాగునీటి సరఫరా, డ్రైన్లలో ఉన్న పైప్‌లైన్లు తరలింపుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఎమినిటీ కార్యదర్శి వారి పరిధిలో తప్పనిసరిగా తాగునీటి సరఫరా సమయంలో నమూనాలు సేకరించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని యుజిడి లైన్లు ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, సుద్దపల్లి డొంకలోని యుజిడి ట్రీట్మెంట్ ప్లాంట్ పక్కాగా పని చేసేలా ఈఈ కోటేశ్వరరావు స్వయంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఏఈలు తమ పరిధిలోని వాటర్ శ్యాంపిల్స్‌లో ఎక్కడైనా ఫిర్యాదు వస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటి కాలుష్యంపై అందే ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో నగర ప్రజలు కొందరు డయేరియా లక్షణాలతో చికిత్స పొందుతున్నారని, గుంటూరు నగరంలో గతంలో జరిగిన డయేరియా ఘటనలను దృష్టిలో ఉంచుకొని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి పైప్‌లైన్‌లు ఎక్కడైనా డ్రైన్లలో ఉంటే వాటిని తక్షణం లిఫ్ట్ చేయాలన్నారు. ప్రత్యేకంగా మద్దిరాల కాలని, బసవతారకరామ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తాగునీటి శ్యాంపిల్స్ తీయాలన్నారు. మురుగు నీరు ఎక్కడైనా పారకుండా నిలిచి ఉంటే కచ్చా డ్రైన్‌లు ఏర్పాటు చేసి మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో ఎస్ఈ శ్యాం సుందర్, సిఎంఓహెచ్ డాక్టర్ ఆషా, ఎంహెచ్ఓ(ఎఫ్ఏసి) మధుసూదన్, ఈఈలు సుందర్రా మిరెడ్డి, కోటేశ్వరరావు, కొండారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

అర్బన్ బ్యాంకు టర్నోవర్ లక్ష్యం రూ.వెయ్యికోట్లు

త్వరలో గోల్డెన్ జూబ్లి ఉత్సవాలు : చైర్మన్ బోనబోయిన శ్రీనివాసయాదవ్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరు అర్బన్ బ్యాంకు అభివద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన బ్యాంకులోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం బ్యాంకు లావాదేవీలు రూ.700 కోట్లకు పెరిగాయన్నారు. వచ్చే ఏడాది కల్లా తమ వ్యాపారం రూ.వెయ్యి కోట్లకు పెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నామన్నారు. జాతీయ బ్యాంకులకు ధీటుగా వినియోగదారులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. గుంటూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రారంభించి 74 సంవత్సరాలు అయిందన్నారు. ఈ సంవత్సరం ఎక్కడా లేనివిధంగా షేర్ హోల్డర్లకు12శాతం డివిడెండ్ ఇచ్చామన్నారు. గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు త్వరలో చేయనున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా బ్యాంకు పాలకవర్గం పనిచేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం ఇద్దరు డైరెక్టర్లు రిటైర్ అవుతారని వారి స్థానంలో కొత్తవారిని ఎన్నుకునేందుకు మీడియాలో బహిరంగ ప్రకటన ఇచ్చారు. 16 బ్రాంచ్ ల్లో ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి,ప్రత్యేక ఎన్నికల అధికారి ద్వారా డైరెక్టర్ ను ఎన్నుకోవటం జరుగుతుందన్నారు. ఎటువంటి రాజకీయ వత్తిడి తమపై లేదన్నారు. వైస్ చైర్మన్ బషీర్, డైరక్టర్లు బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, కాకాని రామారావు, బందా రవీంద్రనాథ్, టి.కేశవ, సైదా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ బోనబోయిన శ్రీనివాసయాదవ్

30వ తేదీ నుండి ఐటిఐ కాలేజీలో యువతకు నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక కలెక్టరేట్ ఎదుట ఉన్న డిఎల్‌టిసి, ఐటిఐ కాలేజిలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా ఈనెల 30వ తేదీ నుండి ఫిట్టర్ హెల్పర్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్, ఆటోమొబైల్ వాషెర్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు ఐటిఐ కాలేజి ప్రిన్సిపాల్ సాయివరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.మూడు నెలలపాటు ఈ కోర్సు ఉంటుందన్నారు. ఈ స్కిల్‌హబ్ ద్వారా ఇప్పటికే మొదటి విడతలో డేటా ఎంట్రీ కోర్సులో శిక్షణ పూర్తి చేయటం జరిగిందని, ఇప్పుడు డిమాండ్ ఉన్న మూడు కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఉచిత శిక్షణ కల్పించి, వారికి స్థానిక, ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించటం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు నైపుణ్య శిక్షణ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కనీస విద్యార్హత 10వ తరగతి ఉండాలని, వయోపరిమితి 18-35 ఏళ్ల మధ్య ఉండాలన్నారు. కావున ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే కాలేజిలోగానీ, ఫోన్ ద్వారా 807460727, 8333973929 నంబర్లలో సంప్రదించాలన్నారు.

హిందూ ఫార్మసీలో రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రఘు బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈజాబ్‌మేళాలో 30 ప్రముఖ కంపెనీలు పాల్గొంటా యన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పిజి విద్యా ర్హతలు కలిగి, 18-35 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు హాజరు కావచ్చన్నారు. ఆసక్తి ఉన్న వారు విద్యార్హతల సర్టిఫికెట్లు, బయో డేటాతో 28న ఉదయం 9.30 గంటలకు హిందూ ఫార్మసీ కాలేజి లో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఇతర వివరా లకు 63648 67800, 63648 67801, 6364867802 నంబర్లలో సంప్రదించాలన్నారు.